తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
09 మే 2025
పేజీలు : 08





## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు

**కాళేశ్వరం ,మే 08,( జనం సాక్షి)** : కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో జరగబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా ఇక్కడకు వచ్చే యాత్రికులకు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించబడుతున్నాయి అని మండల తహసిల్దార్, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, ఎస్సైలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు . రోడ్ల వెంట చాలా మంది దుకాణదారులు రోడ్లను ఆక్రమించి పందిర్లు మరియు ఇతర సామాన్లు రోడ్లపైకి వేస్తూ రోడ్లపై వెళ్లే వాహనదారులకు పాదచారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్టు పరిశీలించి వాటిని తొలగించాలని ఆదేశించినట్లు వారు తెలిపారు.

కొత్తగా ఏర్పాటు చేయబోయే దుకాణాలు కానీ ప్రస్తుతం నిర్వహిస్తున్న దుకాణాలు కానీ గ్రామపంచాయతీ అనుమతి మరియు లైసెన్సు లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదు అని ముఖ్యంగా దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్లపై విచ్చలవిడిగా వేయకుండా ప్రతి ఒక్క దుకాణంలో చెత్త డబ్బాను ఉపయోగించాలని వారు కోరారు. ప్లాస్టిక్ పాలిథిన్ సంచుల అమ్మకం వాడకంపై నిషేధం అమలులో ఉన్నందున వీటిని ఎవరైనా అమ్మిన లేదా వాడిన పంచాయతి రాజ్ చట్టాన్ని అనుసరించి జరిమానా విధించబడును అని తెలిపారు.

అలాగే పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు హొటల్లోని ఆహార పదార్థాలు మరియు హొటల్ రూములను రేట్లను నియంత్రణ కోసం విజిలెన్స్ టీం ఏర్పాటు చేయవలసినదిగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించి ఉన్నందున హొటల్ యజమానులు మరియు దుకాణదారులతో సమావేశం నిర్వహించబడును అని తెలిపారు.

కాళేశ్వరం ప్రజలు ప్రజాప్రతినిధులు మిగతా 2లో..

# మృత్యుశకటాలు!



- ఇసుక లారీ ఢీకొని గారేపల్లి కూడలిలో తులసి గారి రాజలింగు మృతి
- ఇసుక లారీలు ఈ ప్రాంతానికి శాపమా....!
- రోజుకో ఘటనతో రహదారిలో భయానికి వాతావరణం

కాటారం మే 8 (జనం సాక్షి ): డ్రైవర్ తాగిన మత్తులో వాహనాలు నిత్యం ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది . కాటారం డివిజన్ ప్రాంతంలో మానేరు నది గోదావరి ప్రాంతం ఉండడం వలన ఇసుక అధికంగా లభించడం వలన ప్రభుత్వం ఇసుక టెండర్లు పిలిచి ఇక్కడ నుండి ఇసుకలు తరలిస్తున్నారు. ఈ ప్రాంతంలో సహజ వనరులు మెండుగా ఉన్నవి ఇసుక నాణ్యత మంచిగా ఉండడం వలన ఈ ప్రాంతానికి లారీలు అధికంగా వస్తున్నవి. ఇక్కడి నుంచి ఇసుకకు డిమాండు ఉండవలన ఈ ప్రాంతానికి ప్రత్యేకత , ప్రాంతానికి ఎలాంటి లాభం చేకూరక అధికంగా నష్టం జరుగుతోంది . ఈ ప్రాంతంలో నీటిమట్టం తగ్గి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం వేసంగి పంటకు బోర్లు ఎత్తివేసి పంట కొరకు రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. నెల కింద జరిగిన ఇసుక లారీ సంఘటనలో గారేపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి తోట రవి రెండు కాళ్లు కోల్పోయాడు. కుటుంబం దీన వ్యవస్థలో ఉంది ప్రభుత్వం ఆదుకుంటుందని కుటుంబం ఎదురుచూస్తోంది . రెండు కాళ్లు తెగి మంచానికి పరిమితం అయ్యాడు . ఆ కుటుంబం పిల్లలు చాలా ఇబ్బందులతో కాలం గడుపుతున్నారు. ఈ ప్రాంతం నుండి ఇసుకను తీసుకువెళ్లడం ఆపివేయాలని డిమాండ్ మొదలైంది . ఈ ప్రాంతంలో రహదారి వెంబడి బెల్టు షాపులు అధికంగా ఉండి రాత్రి పగలు డ్రైవరు మద్యం సేవించడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీస్ వ్యవస్థ ఒకచోట పార్కింగ్ ఏర్పాటు చేసి లారీలు నెమ్మదిగా వెళ్ళేటట్టు చూడాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్నప్పటికీ పోలీసు యంత్రాంగం పట్టి పట్టినట్టు ఉండడం వలన ఇవన్నీ జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు . పొలాలకు వెళ్లి రైతులు ఎద్దుల బండ్లు దారి నడవకుండా ఉండడం వలన ఇసుక రీచ్ గుత్తి దారులు బెదిరించిన సంఘటన ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన నిబంధనలు పెట్టి మెల్లగా ఈ ప్రాంతం దాటేవరకు వెళుతూ ప్రజల జీవుల ప్రాణాలు కాపాడాలనిఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు .





# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




**బెల్లంపల్లి, మే 8, (జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని కర్జి జంగాల్ పేట గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా కోట శివకృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతకు, వ్యవసాయంలో నూతన పద్ధతులను వివరించారు. రైతులు తక్కువ యూరియా వాడటం, సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, రశీదులను భద్రపరచడం, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందటం, సాగు నీటిని ఆదా చేయండం, భావితరాలకు అందించడం, పంట మార్పిడి పాటించడం, సుస్థిర ఆదాయాన్ని పొందటం, చెట్లను పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భీమిని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేఖ మాట్లాడుతూ రైతులు వరి, ప్రత్తి పంటలను మాత్రమే కాకుండా ఇతర పంటలు కూడా సాగు చేయాలని సూచించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడి కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కర్జి జంగాల్ పేట గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా స్రవంతి, నాగరాజు, నెన్నెల మండల వ్యవసాయ అధికారిని పుప్పాల సృజన, వ్యవసాయ విస్తరణ అధికారి రామచందర్, గ్రామ మాజీ సర్పంచ్ రావుల సత్యనారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు

- టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్



**బెల్లంపల్లి, మే 8, (జనంసాక్షి) :** టీడీపీ పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు వరిస్తాయని, సీనియర్ జూనియర్ అనేవి చెప్పుకోవడానికి తప్ప ఉపయోగముండదని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూతన మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వాసాల సంపత్, ఓరగంటి భార్గవరామ్ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. పరిశీలకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని సీనియర్ జూనియర్ అని చెప్పుకుంటూ తిరిగితే ప్రయోజనం ఉండదని అన్నారు. వెనకటి కాలం వెనుకనే పోయిందని ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే అను నిత్యం కష్టపడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలలో మమేకం కావాలి తప్ప పార్టీ పేరు చెప్పుకొని తిరగడం సమంజసం కాదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆలయన్స్ కాబట్టి తెలంగాణ రాష్ట్రానికి అదనపు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. వివిధ మండలాల అధ్యక్షుల పేర్లు బెల్లంపల్లి మణిరాం సింగ్, ప్రధాన కార్యదర్శి జీవరత్నం, కోశాధికారి అంబాల మహేందర్, తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లేష్, కోశాధికారి బీర్కూరు శ్రీనివాస్, నెన్నెల మండల అధ్యక్షుడు ఠాకూర్ గణేష్ సింగ్, ఉపాధ్యక్షుడు బుకల శంకర్, కోశాధికారి రాములు, బెల్లంపల్లి రూరల్ అధ్యక్షులు గద్దల నారాయణ, కాసిపేట మండల అధ్యక్షుడు సోగాలసాగర్, కన్నెపెల్లి మండల అధ్యక్షులు గోమాస పోషమల్లు లను అధికారికంగా ధ్రువీకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మిక సంఘాల విలీన సభను విజయవంతం చేయండి

- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సిసిడబ్ల్యూయు-ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం

**నస్పూర్, మే 8, (జనంసాక్షి):** మే 11న భూపాలపల్లిలో జరిగే రెండు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల విలిన సభకు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సిసిడబ్ల్యుయు- ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం పిలుపునిచ్చారు.గురువారం శ్రీరాంపూర్ బస్టాండ్ కు సమీపంలోని సివిల్ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని



మాట్లాడారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సీసీడబ్ల్యూయు-ఐఎఫ్టియు) గతం(2013)లో కొన్ని అనివార్య కారణాలవల్ల చీలిక ఏర్పడి రెండు యూనియన్లుగా ఆవిర్భవించి సింగరేణిలో పనిచేసాయని తెలిపారు.కాంట్రాక్టు కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలోనే సింగరేణిలో ఒక బలమైన సంఘంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ని ఏర్పాటు చేయాలని పై నాయకత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు.కాబట్టి ఒకే ఆలోచన కలిగిన రెండు సంఘాలను విలియం చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు బి యాదగిరి, శంకర్, సుధాకర్, రాంబాబు, సురేష్, నగేష్,విజేందర్, రాకేష్, సమ్మయ్య, శారద, మల్లేశ్వరి, శిరీష, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు

మరియు వ్యాపారస్తులు ప్రభుత్వానికి సహకరించి సరస్వతీ పుష్కరాలని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో అధికారులు కోరారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత.

**రితేష్ రాథోడ్**



**కడెం, మే 8(జనం సాక్షి) :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు.గురువారం రోజున కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం 19వ వార్షికోత్సవ వేడుకలకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ కమిటీ సభ్యులు రితేష్ రాథోడ్ గారినీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రితీష్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రజలందరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని,నిత్య పూజలతో ఏకాగ్రత పెరిగి,జీవన ప్రయాణం సాఫల్యం అవుతుందని ముందుగా యువకులు భక్తి భావంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బీజేపీ మండల అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు జక్కుల సత్తయ్య యాదవ్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కడెం, మే 8(జనం సాక్షి):** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలోనీ వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ సందర్శించారు. కేంద్రంలో రైతులు పోసిన వడ్ల తేమాను పరీక్షించారు. కొనుగోలు కేంద్ర యాజమాన్యం రైతుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారితో పాటు మండల తహసిల్దార్ ప్రభాకర్, రెవిన్యూ శాఖ అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**మంచిర్యాల ప్రతినిధి మే 8 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో మంచిర్యాల బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం, మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రమూకలను అంతమొందించిన భారత సైన్యానికి త్రివిధ దళాల సైనికులకు పూలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, సీనియర్ బీజేపీ నాయకులు రఘునాథ్ ఎర్రబెల్లి మాట్లాడుతూ పహల్గాం లో భారతీయుల పై ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతి స్పందనగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉగ్రవాదుల స్థావరాల పై దాడి చేసి ఉగ్రవాదులను మట్టికరిపించిన భారత సైన్యాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, గాజుల ముఖేష్ గౌడ్, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణ మూర్తి,




బియ్యాల సతీష్ రావు, మోటపలుకుల తిరుపతి, తుల ఆంజనేయులు, గడ్డం స్వామి రెడ్డి, సత్రం రమేష్, కర్రె లచ్చన్న, మిట్టపల్లి మొగిలి, జోగుల శ్రీదేవి, మోతె సుజాత, నాగుల రాజన్న, బింగి ప్రవీణ్, కొండవీటి తిరుమల, పబ్బతినేని కమలాకర్ రావు, సుధాకర్ రావు, పల్లి రాకేష్, రాకేష్ రెన్వ, బోయిని హరికృష్ణ, కుర్రె చక్రి, రాయెల్లి మల్లేష్, మెరిడికొండ శ్రీనివాస్, కంకణాల సతీష్, అర్నకొండ శ్రీనివాస్, జయ రామ రావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల బీజేపీ అధ్యక్షుడిగా గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల మే 08 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కమల దళపతిగా అంకుశాపురం గ్రామానికి చెందిన గుర్రపు నాగరాజు గౌడ్ నియమితులయ్యారు. ఏప్రిల్ 3, 1993న మండలంలోని అంకుషాపురం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మి-కీ:శే: రాయకొమురు దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన గుర్రపు నాగరాజు గౌడ్ ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసించాడు. గత 8 సంవత్సరాల క్రితం దేశభక్తి భావాలు కలిగిన భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితుడై..బిజెపి నాయకుడు కాసర్ల అరవింద్ రెడ్డి నాయకత్వంలో బిజెపిలో చేరాడు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ..పార్టీ పెద్దల మనసును గెలుచుకున్నాడు. పార్టీ ఇచ్చే కార్యక్రమాలతో పాటు..ప్రజా సమస్యలపై గళమెత్తడం ఆయన నైజం. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఆయన..పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తుండేవాడు. అలాగే ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ..మండలంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుని..మంచి నాయకునిగా ఎదిగి..ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం ఆయనకు బిజెపి బూత్ కమిటీ కన్వీనర్ గా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ..ఆయనకు ఇష్టమైన రాజకీయ నేత అయిన ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని, అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి మండలంలో కాషాయ జెండాను రెపరెపలాడేలా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా భాజపా నాయకత్వానికి హామీనిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో తనకు ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు..కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదీశ్వర్, దుగ్యాల రామచంద్రరావు దొంగల రాజేందర్ జిల్లా మండల నాయకులకు గురపు నాగరాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు ఆసుపత్రికి రూ. 20 లక్షల ఆపరేషన్ సి అర్మ్ మిషిన్ అందజేత

**ములుగు ప్రతినిధి, మే 08(జనంసాక్షి) :** సిఎస్ఆర్ లో భాగంగా ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి కి 20 లక్షల విలువ గల ఎముకల విభాగానికి చెందిన ఆపరేషన్ సి ఆర్మ్ మెషిన్, ఓట్ లైట్, ఫ్రాక్చర్ టేబుల్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ చేసిన గొప్ప పనిని అభినందించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి ఉపయోగపడే



ఇటువంటి మంచి పనులు చేయడానికి ముందుకు రావాలని సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ జగదీష్, ఇసిఐఎల్ ప్రతినిధులు సి మురలిధర్, ఈడి(ఏపీ, ఎస్డి, ఈఎస్డ్, హెచ్ఆర్), సుధన్షు కుమార్, ఎడ్ (ఫైనాన్స్), రంజన్ శ్రీవాస్తవ, ఏజీఎం (ఫైనాన్స్)డాక్టర్ పి వేణు బాబు, సీఎంఓ, ఎస్డి జీఎం, ఎ రామకృష్ణ, ఎస్ఎం - హెచ్ఆర్, డి షిరిషా, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి, ఎం కుమార్, యూనియన్ ప్రతినిధి ఎ సాంబ మూర్తి, కార్పొరేట్ ప్రభుత్వ జనరల్ ఆ సుపత్రి డిపార్ట్మెంట్, డాక్టర్లు డాక్టర్లు, వినయ్, శాంతి, బిక్షపతి, బింగి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయంలో పూజలు

**నిర్మల్ రూరల్, మే8(జనంసాక్షి) :** జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గం లో ఇటీవల విహారయాత్రకు వెళ్లిన హిందూ పర్యాటకులపై జరిగిన దాడికి ప్రతీకారచర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోనీ ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెట్టిన భారతీయ త్రివిధ దళాల సైనిక బలగాలకు మద్దతుగా పట్టణంలోని నాయిడివాడ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్, కాలనీ వాసుల ఆధ్వర్యంలో సైనికులకు గురువారం సంఘీభావం ప్రకటించారు.ఇందులో భాగంగా స్థానిక సంజీవని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సైనికులకు ధైర్య స్థైర్యాలను శక్తి, యుక్తులను అందించి వారికి అండగా హనుమంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కే.లింగన్న, జి.పోశెట్టి,ఎన్.రమేష్,రాం మహేష్,దుబ్బ నారాయణ,లక్ష్మణ్,కూన రాములు,సుదర్శన్,రామ్ మల్లేష్,సాయినాథ్, పొలస భరత్,ఏపూరి ప్రమోద్, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కడెం, మే 8(జనం సాక్షి) :** కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామంలోనీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం 19వ వార్షికోత్సవ వేడుకలు గ్రామస్తులు నిర్వహించిన సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మా బోజ్జు పటేల్ గురువారం రోజున 19 వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తదుపరి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం కడెం మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృత్యువాత

**గణపురం, మే 08 (జనం సాక్షి) :** మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఒంటెరు భాస్కర్ కు చెందిన పాడి గేదే బుధవారం రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఉదయం మేత కోసం బయటకు వెళ్లిన పాడి గేదె సాయంత్రం ఇంటికి రాకపోవడంతో ఉదయం భాస్కర్ బయటకు వెళ్లి చూడగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెంది కనిపించింది. సుమారు 70 వేల విలువ చేసే గేదె మృతి చెందడంతో రైతు భాస్కర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా విష్ణు యాదవ్ ఎన్నిక



**రేగొండ (గోరికొత్తపల్లి), మే 08(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతన మండలంగా ఏర్పడిన గోరుకొత్తపల్లి మండల బీజేపీ అధ్యక్షునిగా సూదనబోయిన విష్ణు యాదవ్ ఎన్నికైనట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో బీజేవైఎం మండల అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం విష్ణుయాదవ్‌కి ఉందని, విద్యార్థి దశలో పార్టీ అభివృద్ధి కోసం విష్ణు యాదవ్ చురుకైన పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేశారు. బీజేపీలో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు దక్కుతుందని యువతను ప్రోత్సహించడంలో పార్టీ మరింత చొరవ చూపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విష్ణు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యంత బాధ్యతాయుతమైన పదవిని తనకు అప్పగించినందుకు గాను పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తనకు అప్పగించిన ప్రతి కార్యాన్ని శ్రద్ధతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

## వేసవి ప్రతిభ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, మే 08(జనంసాక్షి):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ ప్రతిభను పెంపొందించుకోవడానికి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ప్రతిభా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో 30 రోజులపాటు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 19న ప్రారంభం కానున్న శిక్షణ కార్యక్రమంలో ఈనెల 19 నుండి 24 వరకు అర్థమెటిక్, 26 నుండి 31 వరకు రీజనింగ్, జూన్ 2 నుండి 6 వరకు జనరల్ ఇంగ్లీష్, 9 నుండి 17 వరకు సామాన్య అధ్యాయనం, 18 నుండి 24 వరకు మాక్ పరీక్షలు, రివిజన్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల సన్నదం కోసం నైపుణ్యాలు జ్ఞానోదయం పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## క్యాంప్ కోచ్‌లకు క్రీడా సామాగ్రి పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలోని వేసవి ఉచిత శిక్షణ శిబిరాల కోచ్‌లకు గురువారం క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ అనుమతితో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వివిధ మండలాల్లో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. వీటికి సంబంధించిన క్రీడా సామాగ్రి జిల్లాకు రాగా అడిషనల్ కలెక్టర్, అశోక్ కుమార్, డివైఎస్ఓ చిర్రరఘుల చేతులమీదుగా గురువారం క్యాంప్ కోచ్‌లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శివసాగర్, వేసవి శిక్షణ శిబిరాల కోచ్‌లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేసి చర్చలు జరపాలి




**బెల్లంపల్లి, మే 8, (జనంసాక్షి):** ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తుంటే వారితో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి ప్రకటించడం దుర్మార్గంగా ఉందని, ఆయన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్యలో గల కర్రెగుట్టల ప్రాంతంలో పక్షం రోజులుగా భారీగా వేలాదిమంది మిలటరీ దళాలు మోహరించి మరణ హెూమాన్ని సృష్టించడంతో అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారన్నారు. బిజెపి నాయకాత్వంలోని మోడీ ప్రభుత్వం కనీస మానవత్వాన్ని మరిచిపోయి ఇటీవలి కాలంలో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆదివాసీలను వందలాది మందిని కిరాతకంగా కాల్చి చంపడం, చిత్రహింసలకు గురి చేయడం మహా దారుణమని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినప్పటిక రాజ్యాంగ ప్రకారం నడుచుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని తుంగలో తొక్కి మావోయిస్టులను భౌతికంగా నిర్మూలించే లక్ష్యంతో కాల్చి చంపేస్తుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మానవతావాదులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించాలని, బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరపాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని, కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## భాదితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలి

- రెవెన్యూ సదస్సు పరిశీలనలో కలెక్టర్ రాహుల్ శర్మ





**రేగొండ, మే 08 (జనంసాక్షి):** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రేగొండ మండలంలోని దమన్నపేట రైతువేదిక, తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపికచేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధిత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ రవి, తహసీల్దార్లు శ్వేతా పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి పునః ప్రతిష్టాపన వేడుకలు





**నడికూడ, మే 8 (జనంసాక్షి):** నడికూడ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం దాతల సహాయ సహకారాలతో ఆలయ పురోహితులు గోపిశర్మ ఆధ్వర్యంలో ఆచార్యులు కిరణ్‌కుమార్ నేతృత్వంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ మాస బహుళ ఏకాదశి మంగళవారం గణపతి పూజ, పుణ్యా వచనం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. ఆంజనేయస్వామి మూల విరాట్ విగ్రహానికి జలాదివాసం కనుల పండుగగా నిర్వహించారు. బుధవారం ధాన్యాధి వాసం, ఫలధీవాసం, నిత్య హెూమం కార్యక్రమం. గురువారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్ఛారాల నడుమ శుభ ఘడియలో వైభవంగా ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నడికూడలో మూడు రోజులు పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీరామ నామం జపిస్తూ జై హనుమాన్ అంటూ పాటలు, భజనలు, కీర్తనలు పాడారు. ప్రతి ఇల్లు బంధువులతో కలకలలాడింది. ఈ మూడు రోజులు మహా అన్నదాన కార్యక్రమం ఆలయ నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యాంసాని వెంకటేష్, సంగని శ్రీనివాస్,గోళ్ళ సత్యం, కొక్కిరాల దేవేందర్ రావు, సంగని సుజాత, కుడ్ల రాజు, ఇరువాల మొగిలి, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సహకార సంఘాల బలోపేతానికి కృషి



**పరకాల, మే 8 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అభివృద్ధి చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పిఏసిఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ,శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. సన్నరకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్‌లో కూడా సన్నరకం వరిసాగు పెరిగింది అని అన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.

## గెలల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం



**నల్లబెల్లి, మే 8 (జనంసాక్షి):** రైతులు సాగు చేసిన ఆయిల్ ఫామ్ గెలలను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఉద్యానశాఖ అధికారి అల్లకొండ జ్యోతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొండైల్‌పల్లె గ్రామంలో కొలగాని రామారావు సాగు చేసిన ఆయిల్ ఫామ్ పంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జనము నాటడం వలన కలిగే లాభాలు, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరించారు. రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రిప్పు విధానం, చెట్లు అమర్చడం, నీటిని పెట్టె విధానం గురించి అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు అధిక దిగుబడి వచ్చి లాభాలను తెచ్చి పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్, డ్రిప్పు ప్రతినిధి చిరంజీవి, రైతులు వీరారెడ్డి, లింగారెడ్డి, ముత్తారెడ్డి, ప్రభాకర్, రాజిరెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

# గ్రామాల్లో అర్హుల పేర్లు డిస్ ప్లే చేయాలి..

- అన్యాయం జరిగితే చర్యలు తప్పవు....
- క్షేత్ర స్థాయిలో ఈ పథకం అర్హులకు చేరాలి...
- మంత్రి పొన్నం ప్రభాకర్...
- కొంత్తకొండలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి, మే 08(జనం సాక్షి) :** గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల పేర్లు డిస్ప్లే చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన 58 వ పుట్టినరోజు సందర్భంగా గురువారం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘనంగా స్వాగతం పలికి అనంతరం మంత్రి వీరభద్ర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భాగంగా కొత్తకొండ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. గ్రామాల్లో అర్హుల పేర్లు డిస్ ప్లే చేయాలని అన్నారు.ఇళ్ల ఎంపిక వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు ఉపయ్యోగపడాలి అని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,యూత్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు,ఆదరి రవి,బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్,చిదురాల స్వరూప,పిడిచెట్టు కనకయ్య,గజ్జల రమేష్,చిట్కూరి అనిల్, నగర బోయిన నాగరాజు, కాంతారావు, గజ్జల సురేష్, మురళి, సుదర్శన్ రెడ్డి, మాడుగుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం, మే 08(జనంసాక్షి) :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఏటూరునాగారంలో గురువారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఎదుట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఇతర నాయకులతో కలిసి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

**స్టేషన్ ఘన్పూర్, మే 08 ( జనం సాక్షి ) :** డివిజన్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ



ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో మహిళలచేత కేక్ కట్ చేపించి మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్టాండ్ లో బస్ లో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల కు, వారితో పాటు ఆర్టిసి డ్రైవర్, కండక్టర్ ళ్లకు భోజన ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఘనపూర్ ఆర్టీసీకంట్రో లర్ సతేష్ బాబు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఝాని, జిల్లా నాయకులు మామిడ్ల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లాకార్యదర్శి కోరుకొప్పు ల మధు, ఘనపూర్ మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, నీల మహేష్,మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, పెసరు సారయ్య, ఏలీయా,కొండ వేణు,పొన్న మధు, జంపాల శ్రీకాంత్, శ్రీనివాస్, బోసు ఐలయ్య, సృజన్, రాహుల్, సందీప్,రేఖ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు అవార్డు అందజేత

**ములుగు ప్రతినిధి, మే 08(జనంసాక్షి) :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పేదరికం నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన సొసైటీ లో ఉత్తమ పని తీరును కనపరిచిన ములుగు జిల్లా సెర్ఫ్ అధికారులకు ప్రభుత్వం అవార్డు అందజేసింది. గురువారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి సంపత్ రావు అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 2024 ఆర్థిక సంవత్సరంలో 226 కోట్లకు గాను 235 కోట్లను అందించేందుకు గాను రాష్ట్ర స్థాయి లో ఉత్తమ స్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు అందించడం జరిగిందని అన్నారు. ఎస్ హెచ్ జి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సంబంధిత అధికారులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రానున్న రోజులలో సంబంధిత అధికారులు ఉత్తమ పనితీరును కనపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్ఫ్ సీఈవో డి దివ్య, ములుగు జిల్లా అదనపు డిఆర్డిఓ జి బాలస్వామి, జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి అధ్యయనోత్సవం

**నల్లబెల్లి, మే 08 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయంలో సీతారామచంద్రస్వామి అధ్యయనోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణ మహొూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ శాశ్వత ధర్మకర్తలు కొండ కృష్ణ స్వామి దంపతులు, మూల విరాట్ దాతలు నీల శ్రీనివాస్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నానబోయిన కోమల రాజారం దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారం దంపతులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్, గోనెల నరహరి, మొగిలి, మార్కండేయ, ప్రమోద్, దేవేందర్, కోటగిరి నారాయణ దంపతులు, పప్పు మొగిలి, స్వామి, కోటి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవ వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్, మే 08 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 3 వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం రాత్రి బోనాలు, గురువారం రోజున బలిహ రణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు, శ్రీ కనకదుర్గ అమ్మవారి ధర్మకర్తల మండలి సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ బుచ్చయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని కుల సంఘాల పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాల నూతన ఉత్సవ కమిటీ నియామకం



**మంగపేట మే08 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనృసింహాస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ 13 మందితో కూడిన బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీని నియమించినట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 17 వరకు జరిగే శ్రీ హేమాచల లక్ష్మీనృసింహాస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గాను యర్రంగారి సురేష్, నాసిరెడ్డి నాగిరెడ్డి, పల్నాటి సత్యం, దామెర సారయ్య, మండవ రామకృష్ణ, పూజరి నరేందర్, వేమా రవి, చందర్లపాటి శ్రీనివాసరావు, కాటబోయిన నర్సింహారావు, చప్పిడి వెంకటేశ్వర్లు, బోడ బొర్రయ్య, బొడ్డు సుధాకర్, పాయం అనితలను నియమించినట్లు దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనర్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం నూతన ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించినట్లు ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు.

**హేమాచల క్షేత్రంకు షటిల్ బస్సుల సర్వీస్ ప్రారంభం.....**

మల్లూరు హేమాచల క్షేత్రంకు బ్రహ్మోత్సవాలకు హాజరైనటువంటి భక్తుల కొరకు ఏటూరునాగారం నుండి మల్లూరు క్షేత్రముకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు చొప్పున రెండు షటిల్ బస్సులతో 6సార్లు గుట్టకు నడిపే విధంగా ఆర్టీసీ వరంగల్ డిపో 2 మేనేజర్ జ్యోత్స్న ఆదేశానుసారం ఏటూరునాగారం కంట్రోలర్ చల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడుపుతుండగా శ్రీ లక్ష్మి నరసింహుడి బ్రహ్మోత్సవాల నూతన ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



**మహబూబాబాద్ ప్రతినిధి, మే 8 (జనం సాక్షి) :** గూడూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ధనరాజ్ స్మారకార్థ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు లక్కీ సిజనల్ 2 టార్లమెంట్ గురువారం 15వ రోజుకు చేరుకోగా ఈరోజు 3 మ్యాచ్ లు నిర్వహించిన టీం లలో మట్టేవాడ టిమ్ కంకర బోడు మహబూబాబాద్ టీం మహదేవ్ గూడెం టీం లు గెలుపొందగా అట్టి మ్యాచ్ లలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు బన్ని సమీర్ నాగేంద్రబాబు కు మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందగెసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వాహకులు భాషిపాక నవీన్ కుమార్ మల్లేష్ యాదవ్ రాజు అశోక్ శ్రీనివాస్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు

## 'దళితరత్న' అవార్డ్ అందుకున్న గణపాక సుధాకర్



**ములుగు ప్రతినిధి, మే 08(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ వారు 2025 సంవత్సరంకుగాను "దళిత రత్న" అవార్డు ను ప్రకటించగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ ఎన్నికయ్యారు. తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ 2025 సంవత్సరంకుగాను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకటించగా బుధవారం హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం చేతుల మీదుగా గణపాక సుధాకర్ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు ప్రకటించడం ఎంతో సంతోషకరమని అన్నారు. 2011లో ప్రజా చైతన్య సమితి సంఘము స్థాపించి దళితులకు మన దేశంలో ఒకే విద్య విధానం అమలు చేయాలనీ చేసిన పోరాటం ఫలితంగా ఈ అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దళిత రత్న అవార్డు అందుకున్న అనంతరం ప్రతి ఒక్కరిని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## లైసెన్స్ కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలి

- చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్

**చెన్నారావుపేట, మే 8 (జనం సాక్షి):** భూ భారతి చట్టంపై అవగాహన కల్పించడానికి లైసెన్స్ కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ఈనెల 26వ తేదీ నుండి జూలై 26 వ తేదీ వరకు 50 రోజులపాటు 5వేలమంది సర్వేయర్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తుందన్నారు. ఆసక్తి గలవారు మీసేవ కేంద్రంలో ఈనెల 17 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల లైసెన్స్ సర్వేయర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన బి. బాలకిషన్



**గంగారం మే 8 (జనం సాక్షి) :** గంగారం మండల నూతన తహసీల్దార్గా బాలకిషన్ గురువారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం వీఆర్ఓలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.